# బీఆర్ఎస్ హయాంలో రోజూ పారిన మిషన్ భగీరథ..

### కాంగ్రెస్ వచ్చాక కరువైన నీళ్లు

### ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జవాబుదారీతనం లేని అధికారులు, నీటి కోసం పడిగాపులు





**ఏటూరు నాగారం, జూన్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఇంటికీ రోజూ క్రమం తప్పకుండా వచ్చిన భగీరథ నీళ్ళు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎప్పుడు వస్తాయో తెలియని దుస్థితి నెలకొందని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. **బీఆర్ఎస్ హయాంలో పరిస్థితి:** గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఏటూరు నాగారం గ్రామాల్లో ఉదయం 6 గంటలకే ప్రతి నల్లాకు భగీరథ నీళ్ళు వచ్చేవి. నీటి సరఫరాలో చిన్న అంతరాయం ఏర్పడినా RWS అధికారులు వెంటనే స్పందించేవారు. కలెక్టర్ నుంచి లైన్‌మెన్ వరకు ప్రతి ఒక్కరూ జవాబుదారీతనంతో పనిచేసేవారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో అధికారులు గజగజ వణికేవారని, పనిలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవనే భయం ఉండేదని స్థానికులు చెబుతున్నారు. **కాంగ్రెస్ హయాంలో దుస్థితి:** ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏటూరు నాగారంలో నీటి సరఫరా పూర్తిగా గాడి తప్పింది. 10రోజులకు ఒకసారి వస్తే గొప్ప, అది కూడా ఏ రోజు, ఏ టైంకు వస్తాయో డి ఈ కి.ఏ ఈ కి.కూడా తెలియని పరిస్థితి. ఫిర్యాదు చేస్తే "పైప్ లైన్ లీకేజీ, మోటార్ కాలిపోయింది" అంటూ సాకులు చెబుతున్నారు తప్ప పరిష్కారం చూపడం లేదు. అధికారుల్లో జవాబుదారీతనం పూర్తిగా కొరవడిందని, ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయరు, ఆఫీస్‌కు వెళ్తే దొరకరని అధికారులు ప్రజలు మండిపడుతున్నారు. **మహిళల ఆవేదన:** కేసీఆర్ ఉన్నప్పుడు నీళ్ల బాధ తీరింది. బిందెలు పట్టుకొని తిరిగే అవసరం లేకుండా పోయింది. ఇప్పుడు మళ్లీ పాత రోజులు వచ్చినయ్. పాత రోజులలో గవర్నమెంట్ బోర్లు ఉండేవి ఇప్పుడు అవి కూడా లేవు అని ఏటూరు నాగారంకు చెందిన అనేకమంది గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. **అధికారుల మొక్కుబడి:** ఈ విషయమై మిషన్ భగీరథ DEని వివరణ కోరగా, "ఏటూరు నాగారం ఏరియాలో సాంకేతిక సమస్యలు ఉన్నాయి. త్వరలోనే పరిష్కరించి రెగ్యులర్ సప్లై ఇస్తాం" అని చెప్పి తప్పించుకున్నారు తప్ప కచ్చితమైన తేదీ చెప్పలేదు. ఏటూరు నాగారం వంటి ఏజెన్సీ ప్రాంతంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి బి ఆర్ ఎస్ హయాంలో మాదిరిగా రోజువారీ నీటి సరఫరా పునరుద్ధరించాలని ఏటూరు నాగారం వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..




**రామడుగు జూన్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని గోపాలరావుపేట గ్రామంలోని ప్రగతి విద్యానికేతన్ పాఠశాల 2000-01 పదవ తరగతి విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళన సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కరీంనగర్‌లోని సంగీత ఇన్ వేదికగా జరిగిన ఈ రీయూనియన్‌లో పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అన్నదానం రాధాకృష్ణ ఉపాధ్యాయులు బివి రమణ అట్ల శ్రీనివాస్ రెడ్డి ఈదులాయి ఆంజనేయులు నముల్ల రమేష్ నాగమణి హాజరై 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులను అభినందించి వారి తీపి జ్ఞాపకాలను గుర్తు చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా ఉపాధ్యాయులను మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించి తమ జీవిత విజయాల్లో వారి పాత్రను కొనియాడారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఫోటో సెషన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని ముంజ గంగాధర్ ముంజ శ్రీనివాస్ తాటిపాముల రమాదేవి సుమన్ రెడ్డి సంపత్ ముజాఫర్ విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులను తోటి స్నేహితులు అభినందించారు.

# మండుటెండల్లో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్ సునీతమ్మ



**రఘునాథపాలెం, జూన్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండుటెండల్లో ఉపాధి హామీ కూలీల దాహార్తిని తీర్చేందుకు శివాయిగూడెం గ్రామ సర్పంచ్ బానోతు సునీతమ్మ మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సర్పంచ్ బానోతు సునీతమ్మ, ఉపసర్పంచ్ తేజావత్ శారద ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీతమ్మ తన సొంత ఖర్చులతో సుమారు 150 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి, ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కల్పించారు. మండుతున్న ఎండల్లో పనిచేస్తున్న కూలీలకు ఈ కార్యక్రమం ఎంతో ఊరటనిచ్చింది. మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్, ఉపసర్పంచ్‌ల సేవా భావాన్ని కూలీలు కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా కూలీలకు అండగా నిలుస్తున్న సర్పంచ్ బానోతు సునీతమ్మ, ఉపసర్పంచ్ తేజావత్ శారద సేవలను అభినందించారు. ప్రజా సేవే పరమావధిగా భావించి నిరంతరం గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రోజా, గ్రామ పెద్దలు నంద్యా నాయక్, లాలు నాయక్, లాల్‌సింగ్, నాగులు, తావు, నెహ్రూ, రవి, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రు, మహిళలు, యువతతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భాద్యతండాలో నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పెంట్యా

### సర్పంచ్ పెంట్యా హాజరుతో సందడిగా వేడుకలు నూనావత్ రవి, జ్యోతి దంపతులకు శుభాకాంక్షల వెల్లువ



**రఘునాథపాలెం, జూన్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని భాద్యతండా గ్రామంలో నూనావత్ రవి జ్యోతి దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పెంట్యా ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన గృహాన్ని సందర్శించిన ఆయన దంపతులకు అభినందనలు తెలియజేస్తూ, కొత్త ఇంట్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి గారు, గ్రామ కార్యదర్శి సునీత గారు, 5వ వార్డు సభ్యులు చందర్ గారు, 7వ వార్డు సభ్యురాలు గుగులోతు అరుణ (చిన్న) గారు, 8వ వార్డు సభ్యులు బానోత్ బేబీ చందర్, మాలోత్ చందర్, అలాగే మాజీ సర్పంచ్ దేవా , మాజీ ఉపసర్పంచ్ నూనావత్ గౌస్ నాయక్, మాజీ ఎంపీటీసీ చందు హాజరై నూతన గృహప్రవేశ వేడుకలకు మరింత శోభ తీసుకువచ్చారు. గ్రామ యువకులు కోట, నాగేష్, లక్షపతి, రమేష్, శ్రీను, యువ నాయ కులు అశోక్ కుమార్, మాలోత్ రవి, ఫకీరా లు పాల్గొన్నారు.

# పదవి విరమణ ఉద్యోగానికి గాని జీవితానికి కాదు




### విద్యుత్ శాఖలో 36 సంవత్సరాలుగా వివిధ హోదాలో సేవలు అందించిన కేఎల్ శ్రీనివాస్

**హైదరాబాద్, జూన్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** పదవి విరమణ ఉద్యోగానికే గాని జీవితానికి కాదని మిగిలిన శేషా జీవితాన్ని కుటుంబ సభ్యుల మధ్య హాయిగా గడపాలని, టీజీఎస్ పీడీసీఎల్ సీఎండీ, జీటేష్ పాటిల్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖ లో 36 సంవత్సరాల పాటు, ఏఈ, ఏడిగా, విజిలెన్స్ అధికారిగా, వివిధ హోదాలో సమర్థవంతంగా విధులను నిర్వహించి ప్రజలకు,ఇటు ప్రభుత్వానికి, శ్రీనివాసరావు చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. విద్యుత్ శాఖలో ఏడీగా హోదాలో పదవి విరమణ చేసిన సందర్భంగా, సిఎండి ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా, ఎండనక, వాననక, పండగలు సెలవులను సైతం లెక్కచేయకుండా, 36 సంవత్సరాల పాటు విద్యుత్ శాఖలో, ఎలాంటి మచ్చ లేకుండా సమర్థవంతంగా, విధులు నిర్వహించి ఈరోజు పదవి విరమణ పొందడం బాధాకరంగా ఉందన్నారు, ఆనాటి జేసీఏ సాటి ఉద్యోగస్తులకు అధికారులకు సహాయంతో ఉద్యోగ ధర్మాన్ని అని అనుసరించిన వాడు, శ్రీనివాస్ అని కొనియాడారు, విద్యుత్ శాఖ ప్రభుత్వ ఖజానాకు, విజిలెన్స్ విభాగంలో పనిచేసినప్పుడు, మొండి బకాయిలను సైతం వసూలు చేసి, సంస్థకు ఆర్థికంగా,అండగా నిలిచారని సందర్భంగా ఆయన గుర్తు చేశారు, పాతబస్తీలో సైతం ఎదురు నిర్వహించినప్పుడు శ్రీనివాసు, ఎలాంటి అధైర్య పడకుండా, మొండి బకాయిలను వసూలు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు, కొన్ని సందర్భాల్లో ఆయన పై దాడులు చేసేందుకు ప్రయత్నించిన శ్రీనివాస్ మొక్క పోయిన ధైర్యంతో, విధులను సక్రమంగా నిర్వహించారని ఆయన తెలిపారు, ఇలాంటి ఉద్యోగి నేడు మన మధ్య ఉండకపోవడం కొత్త బాధగా ఉందని, ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగి, ఎన్నిటికైనా పదవీ విరమణ చేయాల్సింది ఉంటుందని, ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, కే ఎల్ శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, ఉద్యోగుల మంతా మీ వెంట ఉంటామని ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.



# మండుటెండల్లో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**● హర్యాతండా ఉపసర్పంచ్ శ్రీనునాయక్**



**రఘునాథపాలెం, జూన్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండుతున్న ఎండల్లో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రఘునాథపాలెం మండలం హర్యాతండా గ్రామ ప్రజాప్రతినిధులు మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామ సర్పంచ్ స్వాతి ఆధ్వర్యంలో, ఉపసర్పంచ్ బానోత్ శ్రీనునాయక్ తన సొంత ఖర్చులతో సుమారు 250 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కల్పించారు. వేసవి తాపానికి ఇబ్బందులు పడుతున్న కూలీల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కూలీలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రజాప్రతినిధుల బాధ్యతను ప్రతిబింబించే ఈ సేవా కార్యక్రమం గ్రామంలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బానోత్ శ్రీనునాయక్ మాట్లాడుతూ, ఉపాధి పనుల్లో పాల్గొంటున్న కూలీల ఆరోగ్యం మనందరి బాధ్యత. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ సమయంలో వారికి కొంత ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం అని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం సేవలందిస్తున్న ఉపసర్పంచ్ బానోత్ శ్రీనునాయక్ సేవాభావాన్ని గ్రామస్తులు ప్రత్యేకంగా కొనియాడారు. ప్రజా సేవే పరమావధిగా భావించి ముందుండి సేవలందిస్తున్న గ్రామ ప్రజాప్రతినిధులకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ బోడా రాము, 1వ వార్డు సభ్యుడు వాంకుడోతు చందర్, 5వ వార్డు సభ్యుడు బానోత్ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీరా శ్రీను, గ్రామ పెద్దలు, యువత మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



